## పాప మరణాలకు మూలమేది?

I. సృష్టిలో చేర్చబడిందేమిటి?

1. దేవుడు _________ మరియు______________ సృజించెను. ఆది. 1:1
2. దేవుడు తాను చేసింది చూచినప్పుడు అది_________ఉండెను. ఆది. 1:31

II. ఏదెను తోట మధ్యనున్నదేమి?

1. ఆ తోట మధ్యన___________________________ ఉండెను. ఆది. 2:9
2. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తిను దినమున _______వు. ఆది. 2:17

III. ఏదెను తోటలో హవ్వ ఎలా శోధింపబడింది?

1. "ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు_________దేవుడు చెప్పెనా?" అని సర్పం అడిగింది. ఆది. 3:1
2. తాను తిన్నట్టయితే_______________దేవుడు చెప్పినట్టు హవ్వకు తెలుసు. ఆది. 3:3.
3. సర్పం చెప్పిందేమంటే:
   - ఎ. ___________________________ ఆది. 3:4
   - బి. ___________________________ ఆది. 3:5
   - సి. ___________________________ ఆది. 3:5
4. హవ్వ ఆ ఫలములను చూచిన విధము:
   - ఎ. ___________________________ ఆది. 3:6
   - బి. ___________________________ ఆది. 3:6
   - సి. ___________________________ ఆది. 3:6

IV. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలం తినినందున వచ్చిన ఫలితమేమి?

1. వారిద్దరి కన్నులు_________________________________. ఆది. 3:7
2. సర్పము తన___________________________ పోతుంది. ఆది. 3:14
3. పిల్లలను కనుటలో__________ మిక్కిలి హెచ్చింపబడుతుంది. ఆది. 3:16
4. నేల__________ఆది. 3:17 మరియు నరులు తిరిగి_______ చేరుదురు. ఆది. 3:19
5. దేవుడు యిలా అన్నారు: "__________నరుడు_____________ ఒకని వంటివాడాయెను." ఆది. 3:22


V. మంచి చెడ్డల తెలివిని కలిగి పిల్లలు ఈ లోకంలోనికి జన్మిస్తున్నారా?

1. మంచి చెడ్డలు__________________ ఈ కుమారులు. ద్వితీయో. 1:39
2. _________విసర్జించుటకు_______కోరుకొనుటకు చిన్నబిడ్డలకు తెలియదు. యెషయా 7:16
3. ఒకడు గ్రుడ్డివాడైయుండిన యెడల వానికి_____________లేక పోవును. యోహాను 9:41

VI. చిన్న పిల్లలు పాపములో పుట్టినవారై, పరలోక రాజ్యమునుండి బహిష్కరింప బడుదురా?

1. కుమారుడు తన_________ పాపము మోయుటలేదు. యెహెజ్కేలు 18:20
2. మనుష్యుల అంతరంగములో__________సృజించు జెకర్యా 12:1; ఆయన ఆత్మలకు. హెబ్రీ. 12:9 (ప్రసంగి 12:7ను కూడా చూడు.)
3. పరలోక రాజ్యము చిన్న__________ వంటి వారిదే. మత్తయి 19:14

Copyright 1992 - Gospel Light Pub. Co., Delight. AR 71940




కన్నులు తెరువబడ్డాయి
దేవునివలె – మంచి చెడ్డలనెరిగారు

చిన్న పిల్లలు పాపులు, ఎందుకంటే:

1. సొంత కార్యాలా? కాదు
2. శరీరము ద్వారా తల్లిదండ్రులనుబట్టియా? కాదు
3. ఆత్మ ద్వారా–దేవునినిబట్టియా? కాదు

స్టడీ షీటును ప్రెసెంట్ చేయడం:

# "పాప మరణాలకు మూలమేది?"

"పాప మరణాలకు మూలమేది?" అనే స్టడీ షీటు పఠనానికి మంచి ప్రారంభం కావచ్చు, ఎందుకంటే దీనివెంట రాబోయే పఠనానికి యిది పునాదులు వేయడానికి ఉపయోగపడుతుంది.

**ఉద్దేశం**

"పాప మరణముల" షీటుకుగల ఉద్దేశమేమంటే – ఆదాము హవ్వల పాప ఫలితంగా పాపము, భౌతికమైన మరణము లోకంలోనికి ప్రవేశించినా, వారి పాపదోషాలకు తరువాత వచ్చిన తరములవారు భాగస్వాములు కాలేదని చూపడమే. ఉత్తమమైన దేవుని సృష్టి, ఆదాము హవ్వల పాపంవలన మలినమయ్యింది.

**క్లుప్తముగా పాఠం**

దేవుడు సర్వసృష్టిని మేలుగా చేసాడు, కాని పాపాలవల్ల దేవుడు తన మంచి సృష్టికి శాపము పెట్టాడని, ఈ పాఠం క్లుప్తంగా చెప్తుతోంది. పాపము, మంచి చెడ్డల తెలివియు ఆదాము హవ్వల పాపంవలన లోకంలో ప్రవేశించాయి. ఆదాము హవ్వల పాప ఫలితంవలన శిశువులు బాధింపబడుతున్నారే గాని, ఆదాము హవ్వల దోషాన్ని భరించి జన్మించలేదు.

---

**పరిచయము**

[పాఠాన్ని నేర్చుకొనే విద్యార్థిని సిద్ధపరచడానికి, బైబిలుతో అతనికి ఎంత పరిచయముందో ఉపదేశకుడు నిర్ణయించాలి. మంచి ప్రారంభము ఈ క్రింది విధముగా ఉండవచ్చు. (పాఠాన్ని ఉపదేశకుడు ప్రదర్శించేటప్పుడు, ఈ క్రింది సమాచారాన్ని మక్కీకి మక్కీగా పరిచయపరచాలి):]

నీ తెలివిని నేను అవమాన పరచదలచడం లేదు. కాని, బైబిలు స్వభావము, దాని నిర్మాణాన్ని గూర్చి నీకు ఎంతగా గ్రహింపు ఉందో నేను అర్థం చేసికోడానికి గాను సాధారణమైన స్థాయిలో నేను దీన్ని ప్రారంభించగోరతాను. బైబిలు రెండు పెద్ద భాగాలుగా విభజింపబడియున్నదని నీకు తెలుసా? అవి ఏవి?

దానిలో ఎక్కువ సమాచారము కలిగియున్నదేది, పాతదా లేక క్రొత్త నిబంధనా? [దేనిలో ఎక్కువ సమాచారముందో చూపించడానికి, క్రొత్త నిబంధన యొక్క ఆరంభమున్న

చోట బైబిలును తెరచి, ఆ రెండు నిబంధనల మధ్య తారతమ్యాన్ని చూపడానికి వాటి సైజులను చూపించు.]

బైబిలు పలు రకాలైన లేఖికుల యొక్క రచనల సేకరింపై ఉంది. బైబిలంతటిలో 66 పుస్తకాలున్నాయి. పాత నిబంధనలో 39 పుస్తకాలు; క్రొత్త నిబంధనలో 27 పుస్తకాలు ఉన్నాయి.

బైబిలు పుస్తకాల సైజు రెండవ యోహాను పుస్తకంవంటి ఒక పేజీనుండి అనేక పేజీలుగల కీర్తనల గ్రంథంలా సైజులో మారుతూ ఉంటుంది. ప్రతి పుస్తకము వచనాలుగా విభజించబడింది.

పాత నిబంధన నాల్గు ప్రధాన భాగాలను కలిగియుంది: ధర్మశాస్త్రపు అయిదు పుస్తకాలు; 12 పుస్తకాల చరిత్ర, 5 పుస్తకాలు అనుభవ జ్ఞానాంశాలు, 17 పుస్తకాలు ప్రవచనం. ఇవి కొన్ని సార్లు 5 ప్రవక్తల పెద్ద రచనలు, 12 ప్రవక్తల చిన్న రచనలని ఆ రచనల్లో ఉన్న సమాచారపు హెచ్చు తగ్గులనుబట్టి విభజించారు.

క్రొత్త నిబంధన కూడా నాలుగు ప్రధాన భాగాలుగా విభజింపబడింది; 4 పుస్తకాలు ప్రభువైన యేసు జీవితము, ఆయన బోధలు; 1 చరిత్ర పుస్తకము, 21 పత్రికలు (13 పౌలు పత్రికలు, 8 సాధారణ పత్రికలని కొందరు విభజించారు), 1 ప్రవచన గ్రంథం.

ఈ పాఠంలో బైబిలు ఆదినుండి మనం ఆరంభించబోతున్నాం మరియు సృష్టితో ప్రారంభించి, “పాప మరణములకు మూలమేది?” అనే స్టడీ షీటును ఆలోచింపబోతున్నాం. [పేజీ 109 చూడు.]

## I. సృష్టి

1. సృష్టిలో చేర్చబడిందేమి? ఆదియందు దేవుడు సృజించినదేమి? [ఆది. 1:1 నేర్చుకునే వానిని చదువమను] దేవుడు సృజించినదేమి? [అతన్నే జవాబు చెప్పమను. “ఆకాశములను” మరియు “భూమిని” అనే మాటలలో ఖాళీలను పూరించుము.]

2. తాను సృజించిన దానిలో దేవుడు చూచిందేమి? [ఆది. 1:31ని అతన్నే చదువమను] దేవుని సృష్టి ఎలాగుంది? [అతనినే జవాబు చెప్పమను. “చాల మంచిది” అని ఖాళీని పూరింపుము.]

దేవుడు సృజించినది మరి ఏదైనా ఉందా? దేవుడు చేసినది యావత్తు మంచిదేనా? దేవుడు ప్రతిదీ మంచిదిగానే చేసినట్లయితే, యిప్పుడు ఎందుకు అంతా మంచిగాలేదు? దీన్ని ఈ పాఠంలో తరువాత పరిశీలింపబోతాం.

## II. ఏదెను తోటలో

1. ఇప్పుడు మనము ఏదెను తోటను గూర్చి గ్రహిద్దాం. ఏదెను తోట మధ్యలో ఉన్నదేమి. [ఆది. 2:9ని నేర్చుకునే వానిని చదువమను] ఆ తోట మధ్యలో రెండు చెట్లున్నాయి. ఆ తోట మధ్యలో ఉన్న రెండు చెట్ల పేర్లేమి? [“జీవము” మరియు “మంచి

చెడ్డలు" అనే మాటలతో ఖాళీలను పూరింపుము.]

[స్టడీ షీటును వెనుకకు త్రిప్పి – వెనుకవైపు రెండు చెట్ల బొమ్మలు గీచి, "మంచిచెడ్డల తెలివి" మరియు "జీవము" అని పేర్లు అతికించు. ఈ పాఠానికి సంబంధించిన డ్రాయింగును 110వ పేజీలో గమనించు. దీనితో డ్రాయింగ్ ఎలా వేయాలనే ఆలోచన వస్తుంది. రెండే రెండు చెట్లను, ఆదాము హవ్వల బొమ్మలన్నట్లు తమాషా గీతల చూపు. ఎక్కువ డ్రాయింగ్ వేయవలసిన విషయాలు వచ్చేవరకు ఆగు.]

బైబిల్లో పేర్లకు ప్రాధాన్యత ఉంది. "జీవ వృక్షమని," "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమని" అవి ఎందుకు పిలువబడ్డాయని నీవు తలంచుతావ్? ఆ చెట్ల ఫలాలను ఆదాము హవ్వలు తినియుంటే, "జీవమును," "మంచి చెడ్డల తెలివిని" ఆ చెట్లనుండి పొందుతారని "జీవవృక్షము, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమని పేర్లు పెట్టబడ్డాయా"?

2. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలాలను తింటే ఏమి జరుగుతుందని దేవుడు చెప్పాడు? [ఆది 2:17ను అతనిచే చదివించు.] వారు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తింటే, వారేమౌతారు? ["చస్తారు" అని ఖాళీలలో నింపు.]

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? మనం ఏమి చేస్తామో దానికి దేవుడు మనలను బాధ్యులనుగా చేస్తాడు. మనం చేసే ప్రతిదీ ఏదో రకంగా మనలను బాధిస్తుంది, భౌతికంగా కావచ్చు, ఉద్వేగంగా కావచ్చు, మానసికంగా కావచ్చు, సామాజికంగా, నైతికంగా, ఆత్మసంబంధంగా కావచ్చు. ఆ వృక్ష ఫలాలు తినడం వారి జీవితాలమీద ప్రభావాన్ని కలిగించి ఉండొచ్చు.

## III. శోధన

1. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలం తినడంలో హవ్వ శోధింపబడిన సంగతిని యిప్పుడు మనం ఆలోచన చేద్దాం. [ఆది. 3:1ని నేర్చుకొనే వానిని చదువమను.] ఆమెను శోధించడానికి వాడు ఏమి చెప్పాడు? ["తినుము" అనే పదంతో ఖాళీని పూరించు.] హవ్వ శోధింపబడేలా యిది ఎందుకు చేసింది? దేవుడు చెప్పిన దానిని హవ్వ ప్రశ్నించేలా ఒకవేళ అది చేసి ఉంటుందా?

2. ఆ వృక్ష ఫలం తింటే తాను చచ్చిపోతుందనే సంగతి హవ్వకు తెలుసా? [ఆది. 3:3ను అతన్ని చదువమను.] ఆ వృక్ష ఫలం తింటే ఏమి జరుగుతుందని దేవుడు చెప్పాడో ఆ విషయం హవ్వ చెప్పింది. ["చస్తారు" అనే మాటతో ఖాళీని పూరించు.]

3. సర్పము యొక్క సమాధానమేమి? [ఆది. 3:4, 5లను అతన్ని చదువమను.] జరుగదని సర్పము చెప్పిన ఒక సంగతేమి? జరుగుతుందని వాడు చెప్పిన రెండు సంగతులేవి? [ఎ. "మీరు చావనే చావరు"; బి. "మీ కన్నులు తెరువబడుతాయి"; సి. "మంచి చెడ్డలు మీరు ఎరుగుతారు" అనే మాటలతో ఖాళీలను పూరించు.]

సర్పం చేసిన ఈ మూడు ప్రతిపాదనల్లో తప్పేవి, రైటేవి? వారు చస్తారా? వారు చస్తారని దేవుడు తెలియజేసిన సంగతిని మనం ముందే చూచాం. గనుక అది నిజమైన ప్రతిపాదనయే. వారి కన్నులు తెరువబడతాయని, మంచి చెడ్డలను ఎరుగుటలో వారు

దేవునియంతటి వారౌతారని చెప్పబడిన ప్రతిపాదనల విషయమేమి? ఈ రెండు ప్రతిపాదనలు తప్పా, రైటా? వీటిని గూర్చి ఈ పాఠంలో తరువాత నేర్చుకుందాం.

4. ఆ వృక్ష ఫలాన్ని గూర్చి హవ్వ చూచింది ఏమి? [ఆది. 3:6ను అతనిచే చదివించు.] ఆ వృక్ష ఫలాన్ని గూర్చి హవ్వ చూచిన మూడు విశేషములేవి? [ఎ. "ఆహారమునకు మంచిదియు"; బి. "కన్నులకు రమ్యమైనదియు"; సి. "వివేకమునిచ్చు రమ్యమైనది" అనే మాటలతో ఖాళీలను పూరించు.] ఆ వృక్ష ఫలంలో మంచి దానిమీద హవ్వ దృష్టి నిలిపిందా లేక చెడ్డ దానిమీదనా? దానివలన కలిగే చెడ్డ పర్యవసానం మీద తన దృష్టి నిలుపలేక పోయినందున హవ్వ మోసగింపబడింది.

ఆ వృక్ష ఫలమును గూర్చి హవ్వకు నచ్చినదంతయు 1 యోహాను 2:16లో చెప్పబడిన లోకానికి సంబంధించిన విషయాలే. లోకంలో ఉన్న కొన్ని ఆకర్షణీయమైన విషయాలలో మనంకూడా పాపం చేసేలా శోధింపబడతాం, గనుక ఆమెతో మనం పోల్చుకోవచ్చు.

మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలాలను తింటే తాను చస్తానన్న సంగతి హవ్వ ఎరిగియుండియు ఆ వృక్ష ఫలం తిన్నది. మనం చేసేది పాపమని ఎరిగికూడా, మనం కూడా అనేకమైన తప్పులు చేస్తాం. ఒకవేళ ఈ కారణాన్నిబట్టియే, ఆమె చేసినదాని పట్ల, హవ్వ యెడల మనం నిర్దయగా వ్యవహరించకూడదు.

## IV. **ఫలితాలు**

1. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలాలు తినినందున వచ్చిన ఫలితాలను మనం ఆలోచింపబోతున్నాం. ఆదాము హవ్వల కన్నులకు ఏమయింది? [ఆది. 3:7ను అతన్ని చదువమను.] వారి కన్నులు ఏమయ్యాయ్? ["తెరువబడ్డాయి" అన్న మాటతో ఖాళీని పూరించు. ఆదాము హవ్వల కన్నులు తెరువబడినట్టు చిత్రించు. 110వ పేజీ చూడు.]

వారు కండ్లు మూసికొని ఏదెను తోటలో నడుస్తున్నారనా దాని అర్థం? మంచి చెడ్డలను ఎరుగు విషయంలో వారు తమ కన్నులు మూసికొని ఉన్నారని గదా దాని భావం? మరియు ఆ వృక్ష ఫలములు తినిన తోడనే మంచిచెడ్డల పట్ల వారి కన్నులు తెరువబడ్డాయి. వారు వృక్ష ఫలాలను తినకముందు, మంచి చెడ్డల విషయంలో వారు అక్కర కలిగియుండనవసరం లేకుండేది. ఎందుకంటే, మంచి చెడ్డలనే జ్ఞానమే వారికి లేదన్న మాట. కాని వారి కన్నులు ఎప్పుడు తెరువబడ్డాయో అప్పుడు తాము దిగంబరులై యున్నట్టు వారు గ్రహించారు. మంచి చెడ్డల తారతమ్యం ఎరుగ గలిగిన స్థితికి వారు చేరుకున్నారు.

2. సర్పము ఏ విధంగా శిక్షింపబడింది? [ఆది. 3:14ను చదువు.] అది అక్కడనుండి దేనితో ప్రాకుతూ పోవాలి? ["కడుపుతో"నని ఖాళీని పూరించు.]

3. స్త్రీ ఎలా శిక్షింపబడింది? [ఆది. 3:16ను చదువు.] శిశు ప్రసూతిలో అధికముగా హెచ్చింపబడేది ఏమి? పురుషునికి ఆమెపై ఏ అధికారముంటుంది? ["వేదన" "ఏలును" అనే మాటలతో ఖాళీలను పూరించు.]

4. దేవుడు నేలకు ఏమి చేశాడు? [ఆది. 3:17ను చదువు, మరియు "శపింప బడింది" అనే దానితో ఖాళీని పూరించు.] ఇంకా ఏ విధంగా దేవుడు ఆదామును

శపించాడు? [ఆది. 3:19ను చదువు.] ఆదాము దేనికి తిరిగి వెళ్లతాడు? ["భూమికి" అనే మాటతో ఖాళీని పూరించు.]

5. ఆ వృక్ష ఫలం తిన్నందున ఆదాము హవ్వల స్వభావము చెరుపబడిందా? [ఆది. 3:22ను చదువు.] నరుడు ఎవరి వంటివాడైనట్టు దేవుడు అన్నాడు? ["మన" అనే మాటతో ఖాళీని నింపు.] ఏ విధంగా నరుడు దేవునివంటివాడయ్యాడు? అతడు ఎరుగవచ్చింది ఏమి? ["మంచి" "చెడ్డలు" అనే వాటితో ఖాళీని నింపు. చిత్రంలోని ఆదాము హవ్వల క్రింద, "కండ్లు తెరువబడి–దేవునివలె మంచి చెడ్డలను ఎరిగారు." అని వ్రాయి. 110వ పేజీ చూడు.]

మంచి చెడ్డల తెలివిని పొందడానికి ఆదాము హవ్వల స్వభావం చెరుపబడినట్టయితే, దేవునికి చెరుపబడిన స్వభావముందని భావమా? ఎందుకంటే ఆయనకు మంచి చెడ్డల తెలివి ఉంది కదా?

మంచి చెడ్డల తెలివి ఉందంటే, మంచి చెడ్డలను వేరు చేయగల సామర్థ్యముందనేది అందులో చేర్చబడింది, గనుక సన్మార్గాన్ని ఏరుకోవలసిన సందిగ్ధాన్ని నరుడు ఎదుర్కొంటాడు. [అది తినకుంటే యిదంతా వచ్చియుండేది కాదు గదా?]

చెడు జరిగించునట్లు మానవాళి నేడు శోధింపబడవచ్చు. దీనికి ముందు సన్మార్గపు నిర్ణయాలు తీసికోవలసిన అక్కర ఉండేది కాదు – ఎందుకంటే మంచి చెడ్డలను గూర్చిన తెలివియే వారికి లేదు గనుక. వారు [ఆ వృక్ష ఫలాలను] తినిన తరువాత తప్పులను కోరుకోవచ్చు, మరియు అలాటి తప్పు కోరికలు పాపపు కోరికలై ఉంటాయి. వారు తినకముందు, మంచి చెడ్డల తెలివి వారికి లేదు గనుక, వారు పాప యుక్తమైన వాటిని ఏరుకొనడం లేకుండేది.

## V. శిశువులు మంచి చెడ్డలనెరుగుదురా?

1. చిన్న బిడ్డలు లోకంలోనికి జన్మించినప్పుడు, వారు మంచి చెడ్డలనెరుగుదురా? [ద్వితీయో. 1:39ను చదివి, ఖాళీని "లేదు" అని పూరించు.]

2. వారికి మంచి చెడ్డల తెలివిలేదు గనుక, సన్మార్గానికి సంబంధమైన వాటిని ఏర్పరచుకొనడం వారికి తెలుసా? [యెషయా 7:16ను చదువు.] వారికి చేయడానికి తెలియనిదేమి? [కీడును "విసర్జించి" మేలును "కోరుకొనడం" అని ఖాళీలను పూరించు.]

3. మేలు, కీడులు మధ్య వ్యత్యాసం ఎరుగలేనప్పుడు, అతడు పాపము చేయగలడా? [యోహాను 9:41ను చదువు.] ఒకడు గ్రుడ్డివాడైయుంటే, వానికి ఏమి ఉండదు? ["పాపము" అనే పదంతో ఖాళీలను పూరించు.]

"గ్రుడ్డివారు" అనే మాటకు ప్రభువు యొక్క భావమేమి? ఆయన భౌతికమైన గ్రుడ్డితనం గూర్చి మాట్లాడారా? "గ్రుడ్డి" అంటే ఆయన భావం చూడ సామర్థ్యము లేకపోవడం, అంటే గ్రహింపులేకపోవడం కదా? గ్రహించలేని వ్యక్తి బాధ్యుడు కాడని, ఆ కారణాన్నిబట్టి దేవునిచే అతడు పాపిగా ఎంచబడడని కదా ప్రభువు బోధిస్తుంది? చిన్న పిల్లలు కూడా ఇదే తరగతి క్రిందికి రారా?

## VI. చిన్న బిడ్డలు జన్మతో పాపులా?

1. మంచి చెడ్డల తెలివిలేనివారు ఎలా పాపం చేయలేరో, అలా తల్లితండ్రులనుండి పిల్లలకు పాపం సంక్రమిస్తుందా, మరియు ఈ కారణాన్నిబట్టి లోకంలోనికి వారు పాపులుగా జన్మిస్తారా? కుమారుడు తన తండ్రి దోషాన్ని భరిస్తాడా? [యెహెజ్కేలు 18:20ను చదువు.] కుమారుడు ఎవరి పాపాన్ని భరించడు? ["తండ్రి" అనే మాటతో ఖాళీని పూరించు.] ప్రతి వ్యక్తి తన సొంత పాపానికై దేవునికి లెక్క చెప్పవలసియుంటుంది గాని తల్లిదండ్రుల కొరకు కాదని ఈ వచనం బోధించుటలేదా?

దోషము, ఫలితాలు అనేవాటికి మధ్య వ్యత్యాసాన్ని చూడడానికి జాగ్రత్తపడు. ఆదాము హవ్వల పాప ఫలితంగా మనమందరం చస్తాం. అయినా, మనము వారి పాపమునుబట్టి దోషులుగా ఎంచబడతామని దీని భావం కాదు. ఒక మనిషి తన పిల్లలను క్రూరంగా చావగొట్టితే, వారు అతని పాప ఫలితాన్ని అనుభవిస్తారు కాని, అతని పాపాన్నిబట్టి వీరు దోషులుగా ఎంచబడరు.

2. చిన్న బిడ్డ తన ఆత్మను ఎవరి వద్దనుండి పొందుతాడు? [జెకర్యా 12:1 చదువు.] మానవ అంతరంగంలో దేవుడు రూపించేదేమి? ["ఆత్మ" అనే దానితో ఖాళీని పూరించు.] ఆత్మలకు తండ్రి ఎవరు? [హెబ్రీ. 12:9ను చదువు.] దేవుడు ఆత్మలకు ఏమైయున్నాడు? ["తండ్రి" అనే మాటతో ఖాళీని పూరించు.]

మన ఆత్మలు దేవునిచే దయచేయబడ్డాయనే వాస్తవానికి (ప్రసంగి 12:7ను కూడా యోచించు), మనం పాప భరితమైన ఆత్మలుగా లోకంలోనికి వస్తామనే భావం కాదు; ఎందుకంటే, మనం అలా వచ్చియుంటే, దేవుడే కీడుకు మూలమైయుంటాడు, అయితే అలాటిది సాధ్యంకానేరదు (యాకోబు 1:13.)

3. దేవుని రాజ్యము ఎవరికి చెందుతుంది? [మత్తయి 19:14ను చదువు.] దేవుని రాజ్యము ఎవరి వంటివారికి చెందుతుంది? ["చిన్న పిల్లలు" అని ఖాళీని పూరించు.] చిన్న పిల్లలు చెడిపోయినవారును దుష్టులునైయుంటే, పరలోక రాజ్యము అలాటివారికి చెందుతుందన్న మాటేగదూ? కాని చిన్న పిల్లలు పవిత్రులు, వినయంగలవారు, నిర్దోషులై యున్నప్పుడు, దేవుని రాజ్యము తప్పక అలాటివారికి చెందుతుంది.

[స్టడీ షీటు (110వ పేజీ) వెనుక వ్రాయి, "చిన్న పిల్లలు పాపులయ్యింది:

1. వారి స్వకార్యాలవలననా?________
2. తల్లిదండ్రుల, శరీరం ద్వారానా?________
3. దేవుని, ఆత్మ ద్వారానా?"________

విద్యార్థిచే ఈ ఖాళీలను పూరింపజేయుము. అతడు నేర్చుకున్న ఈ పాఠంనుండి ఈ మూడింటికి జవాబు "లేదు" అని రావాలి.]

### సంగ్రహము

[ఈ పాఠాన్ని సంగ్రహంగా చెప్పడంలో, నేర్చుకునేవాడు సరిగా బదులిస్తాడో లేదో చూడడానికి గాను ఈ పాఠంలో తిరిగి వెనుకకు వెళ్లి ప్రధానమైన పాయింట్ల వద్ద

ప్రశ్నలు అడుగుతూ రావాలి. ఉపదేశకుడు ప్రశ్నించుతూ, నేర్చుకునే వానియొద్దనుండి జవాబు రాబట్టాలి.] ఈ పాఠాన్ని సంగ్రహంగా చెప్పడంలో మనకు సరియైన మార్గమేదంటే – ఈ పాఠంలోని ప్రధానమైన ప్రశ్నలకు జవాబులివ్వడమే.

I. సృష్టిలో చేర్చబడ్డవేవి? సరియైన జవాబు "భూమ్యాకాశములు."

II. ఏదెను తోట మధ్యనున్న వేమి? జీవ వృక్షము మరియు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము, వారు దాన్ని తింటే, మరణాన్ని తెస్తుంది.

III. ఏదెను తోటలో హవ్వ శోధింపబడిందెట్లు? దేవుని ప్రశ్నించేలా సర్పము ఆమెను నడిపించింది, తాను చస్తానన్న సంగతి ఎరిగియుండియు, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము యొక్క ఆకర్షణీయమైన లక్షణాలను ఆలోచించింది. హవ్వ చనిపోతాదన్న వాస్తవాన్ని సర్పం కాదన్నది, పైగా వాటిని తింటే మంచి చెడ్డలను ఎరిగినదై దేవతలవలె ఉంటారని అది సూచించింది.

IV. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలాలను తినడంవలన వచ్చిన ఫలితమేమి? సర్పం తన కడుపుతో ప్రాకుతుంది. శిశు ప్రసూతియందు స్త్రీయొక్క గర్భవేదన హెచ్చింపబడుతుంది, మరియు పురుషుడు ఆమెకు ఏలికయై ఉంటాడు. నేల శపింపబడి యుంటుంది. మంచి చెడ్డలను ఎరుగుటలో వారు దేవునివలె ఉంటారు. వారు భూమికి తిరిగి చేరుతారు అంటే, వారు మరణిస్తారు.

V. చిన్న పిల్లలు మంచి చెడ్డల తెలివితో లోకంలోనికి జన్మిస్తారా? చిన్న పిల్లలు మంచి చెడ్డల తెలివి లేకుండగనే లోకంలోనికి జన్మిస్తారు, అందువలన వారు పాపం లేనివారై ఉంటారు.

VI. చిన్న పిల్లలు జన్మ పాపులై, పరలోకరాజ్యంనుండి బహిష్కరింపబడినవారై యున్నారా? కుమారుడు తన తండ్రియొక్క దోష శిక్షను భరించడు, నరునిలో ఆత్మను రూపించువాడు దేవుడు. గనుక, శిశువు పవిత్రమైన నిర్దోషమైన ఆత్మతో జన్మిస్తాడు. చిన్న పిల్లలవంటివారికే పరలోకరాజ్యము చెందుతుంది.

[ఉపాధ్యాయుడు విద్యార్థిని యిలా అడుగవచ్చు: శిశువుగా నీవు బాప్తిస్మం పొందావా? నీవు ఎందుకు బాప్తిస్మంపొందింది నీకు తెలుసా? నీవు జన్మించినప్పుడే పాపిగాను, శిక్షార్హుడవుగాను ఎంచబడ్డావా?

పిల్లలు పాపంలో పుట్టారని రుజువు చేయడానికి ఉపయోగింపబడే కీర్తన. 51:5ను ఉపాధ్యాయుడు ఆలోచింపవచ్చు. ఈ స్టడీ షీటులో మనం నేర్చుకున్నదానికి వ్యతిరేకంగా, కొందరు ఈ వచనాన్ని చిన్న పిల్లలు పాపంలో జన్మించారని రుజువు చేయడానికి వినియోగిస్తారు? NIV మరియు NRSV వంటి తర్జుమాలను వినియోగించి, లేక ఈ వచనాన్ని తప్పుగా వర్తింపజేసి వారు ఈ పని చేస్తారు. ఆది భాష, హెబ్రీ యిలా అంది: "నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను."

తన జీవితంలో జరిగిన హీనమైన కార్యాల విషయంలో విలపించుతూ, తాను జన్మించిన దుష్ట పరిసరంవలన అతడు ఎంతగా ప్రభావితం చేయబడ్డాడో తలంచుకొని దావీదు తన్ను తాను తక్కువ స్థాయికి దించుకున్నట్టు ఈ వచనం కన్పిస్తుంది. ఇది వాస్తవమైనప్పుడు, అతడు కేవలం ఏమంటున్నాడంటే, "నేను ఏ దుష్ట వాతావరణం

లోనికి జన్మించానో, దానిచే నేను పట్టబడి, నా జీవిత ఆరంభంనుండి నేను దానిచే బాధింపబడ్డాను."

తీవ్రమైన చలి, మంచు వాలే ప్రాంతంలో జన్మించిన మనిషితో దీన్ని పోల్చవచ్చు; అతడు మంచు చలితో ఆవరించిన ఒక రోజున, "మంచు తుఫానునందు నా తల్లి నన్ను గర్భమున ధరించెను, భయంకరమైన చలి రాత్రిలో మంచు పడుతూ ఉండగా నేను జన్మించాను. ప్రపంచంలోని ఈలాటి ప్రాంతమందు నేను జీవిస్తున్నానంటే ఆశ్చర్యపడ నవసరం లేదు" అని అన్నాడు.

మంచు తుఫానులో జన్మించినందున అతడు మంచు గడ్డయై పుట్టాడని అతడు తలంచినట్టు ఆ ప్రతిపాదన సూచించదు. అదే విధంగా, "నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను" అన్న దావీదు యొక్క ప్రతిపాదన, ఏ విధంగాను తాను పాపిగా జన్మించినట్టు దావీదు తలంచాడని తెలుపదు. తన జన్మకు ఆవరించియున్న పరిస్థితులను మాత్రమే ఈ ప్రతిపాదన యోచిస్తుంది, జన్మించినమీదట దావీదు స్వభావాన్ని గూర్చి అది చర్చించదు. తాను పాపిగా జన్మించాడనే తీర్మానం ఈ వచనమందు గుప్తమైనది కాదు.

మంచి చెడ్డల తెలివి కలిగియుండడంవలన ఉద్భవించే దుఃఖము, మితిమీరిన బాధ, దోషమునుండి వారిని తప్పించుటకే కాబోలు మంచి, చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినవద్దని దేవుడు ఆదాము హవ్వలను కోరినట్టు ఉపదేశకుడు (ఉపాధ్యాయుడు) సూచింపవచ్చు. మనకు నీచంగా ఉండాలని కొన్ని సార్లు దేవుడు మనకు నిర్బంధం కలుగజేస్తాడని మనం తలంచకూడదు, కాని దేవుడు నిర్బంధించేవన్నీ మన మేలుకే.

నేర్చుకునేవాడు ఈ పాఠాన్ని అర్థం చేసికొన్నట్టు నిశ్చయత కలిగిన తరువాత, తరువాత స్టడీకి సమయాన్ని ఏర్పాటు చేసికో.]